# Eenadu




స్వర్ణభారత్ ట్రస్ట్ కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు

## జీఎస్టీతో లక్షల్లో బ్యాంకుల కొలువులు

- కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు వెల్లడి
- బ్యాంకు పరీక్షలకు ఉచిత శిక్షణ ప్రారంభం

**ఉంగుటూరు, న్యూస్‌టుడే:** యువత అన్ని రంగాల్లో ముందుంటే దేశం ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందుతుందని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరులోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో సోమవారం బ్యాంకు పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రానున్న రోజుల్లో జీఎస్టీ ద్వారా భారత దేశంలో 4 నుంచి 5 లక్షల బ్యాంకుల ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లు వస్తాయని తెలిపారు. ఇందుకోసం విజయవాడ చాప్టర్‌లోని ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్టులో యువతకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని యువకులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి సుజనా చౌదరి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉపాధి అంశాలతోపాటుఉద్యోగాంశాల్లోనూ శిక్షణ ఇస్తున్న స్వర్ణభారత్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్, ట్రస్ట్ కార్యదర్శి చుక్కపల్లి వరప్రసాద్, డైరెక్టర్ శరత్ బాబు, సీఈవో పరదేశి తదితరులు పాల్గొన్నారు.